# కళ్యాణం వచ్చినా...

రచన: "పి. కళ"

షర్టింగ్ తీసుకుందామని షాపులో అడుగు పెట్టబోయే నాకు పెద్ద పాకెట్‌తో ఎదురైన ఆ యువతిని చూచి.

'ఓ రాజూ... రాజేశ్వరీ' అన్నాను అప్రయత్నంగా.

'నువ్వా రాధా! అబ్బ! ఎన్నాళ్ళయింది నిన్ను చూచి... చాల పెద్ద మనిషి తరహా వచ్చేసింది సుమా... ఇంతకీ ఇక్కడేం చేస్తున్నావ్' అందామె.

'ఆ... లెక్చరర్... పెళ్ళయిందనుకుంటా నీకు... మీ వారేం చేస్తారు?'

'లాయర్... నీకు పెళ్ళి...'

'ఆ! రెండేళ్ళయింది అయికూడా'

'మీ ఆవిడ ఏం చదువుకుంది?'

'చదువా... ఉత్తరం ముక్క వ్రాయగలదు రాజూ... కొంచెం ఆలస్యంగా కథలు చదివి అర్థం చేసుకోగలదు...'

'ఓహో! అందంగా ఉండి ఉంటుంది'

'లేదు రాజూ!... అవయవ లోపం, అంద వికారం లేకుండా సామాన్యంగా అమాయికంగా ఉంటుంది.'

'అయితే బాగా కట్నం లాగావన్నమాట'

'ఉహూ! నా ఆశయాలు నీకు తెలియనివా రాజూ అలా అడిగావ్! కట్నం విషేధం గురించి అన్ని ఉపన్యాసాలు దంచిన నేను కట్నం ఎలా తీసుకుంటాననుకున్నావ్!'

'ఆశ్చర్యం వేస్తుంది రాధా! అందం, చదువు, సంస్కారం, ఆస్థి అన్ని విధాల ఉన్న నీవు అలాంటి అమ్మాయిని ఏం చూసి చేసుకున్నావ్?'

''ఏమీ లేకపోవటం చూచే.... అన్ని విధాల ఉన్న కన్యను చేపట్టే శక్తి నాకు లేదని ఒకనాడు ఋజువైంది. మళ్ళీ అదే ప్రయత్నం చేయటం ఇష్టంలేకపోయింది రాజూ.... సర్వలక్షణ లక్షితమైన ఒకేఒక స్త్రీ మూర్తిని మనసా ప్రేమించి అర్ధాంగిగా కోరుకుని ఆమెచేత తిరస్కృతుడనయ్యానుగదా! అందుకే ఆమెకు విరుద్ధంగా ఉన్న అమాయకం తప్ప ఏమీ తెలియని స్త్రీమూర్తిని నా భార్యగా గ్రహించాను. అయినా ఆ అమాయకంలోనే ఎంతో ఆనందం. ఆ ముగ్ధ వ్యక్తిలోనే అనంతమైన సుఖం పొందుతున్నాను రాజూ!'

'ఊ.... మరి నీ భార్యని చూపించవూ..'

'ఎదీ నేనిక్కడ ఇంకా కాపరం పెట్టందే! మాయింటి దగ్గర్నుంచే పురిటికని మా అత్తగారువాళ్ళు తీసుకెళ్ళారు. నేనొక చిన్న రూంలో అద్దెకుంటున్నాను మరో ఆరు నెలల తర్వాత సంగతి..'

'అయితే తండ్రివి కూడా కాబోతున్నావన్న మాట'

చిన్నగా నవ్వాను,

'చంద్రి పెళ్ళయిందనుకుంటా... పిల్లలా....'

'ఆ, ఈ మధ్య ఓ ఆడపిల్ల...మీఅమ్మ, నాన్నగారు కులాసా...'

'నాన్న పోయారు రాధా!' ఆమె వదనంలో నీలితెరలు ఆవరించాయి.

'అదెప్పుడూ' అన్నాను ఆతృతగా....

'మూడేళ్లయింది... రెండు రోజుల జ్వరంతో'

"మరి మీ అమ్మగారు ఎక్కడ?"

''నా దగ్గరే ఉండేది. ఈ మధ్యనే మా ఊరు వెళ్ళింది.... మీ అన్నయ్యలు వదినలు అంతా బావున్నారు కదూ....''

''ఆ....''

తన యింటికి ఆహ్వానించుతుందేమో అనుకున్నాను. కాని రాజు అలాంటి మాటే రానీయలేదు. పెళ్ళయిన యువతి అయినా ఆ చిహ్నాలేమీ ఆమెలో మచ్చుకైనా కన్పించలేదు. అదే మరొక స్త్రీ అయితే ఆశ్చర్యం కలిగేదేమో గాని సాక్షాత్తూ ఆమె రాజేశ్వరి కాబట్టి అదంత ముఖ్యమయిన విషయంకాదు.

"ఇంక ఉంటా రాధా...'' అంటూ వెళ్ళిపోయే ఆమెను చూస్తూ ఆ రోజు షాపింగ్ మానుకొని తిరుగుముఖంపట్టాను.

అది ఇంటర్‌లో జాయినయిన సంవత్సరం. మొదట్నుంచీ అందమైన అమ్మాయిల వెనక తిరగాలన్నా వాళ్ళతో మాట్లాడాలన్నా ఆఖరికి వాళ్ళని ఏడిపించటం అన్నాకూడా నాకు సరదాయే. ఉదయం సాయంత్రం కూడా వాళ్ళని ఇంటి నుంచి బడికి, బడి నుంచి ఇంటికి జాగ్రత్తగా అప్పగించటం మానుకోలేని అలవాటు. వాళ్ళకి వినబడేలా విట్లు వేయటం, కారం కారంగా చమత్కారం ప్రదర్శించటం, వాళ్లు నవ్వుతున్నారో లేదో పరిశీలించటంలో మంచి చతురుడివి. అద్దమైన హిందీ సినీమాలు చూడ్డం అందులో పాటలు వచ్చేవరకూ తంటాలుపడి అమ్మాయిలకి వినిపించటం లాంటి హాబిట్సు నావి ఇంతేగాక ఏదయినా నవల కనిపించితే కాలేజీలో వెనక బెంచీలో కూర్చుని పూర్తి చెయ్యటం తప్పనిసరి విషయం. అందుకే ''పద్దెమిదేళ్ళు నిండుతున్నా యింకా గాడిదలా బోడి ఇంటరే... నీకన్నా ఆడపిల్లలు నయం" అని నాన్నగారిచేత చివాట్లు తినడం. కాని ఏం చేయను! అందులో ఏ ఒక్కటీ మానుకోడానికి వీలులేని విషయమేనయ్యే. ఏది మానినా ఆ పూట భోజనం సహించదు గదామరి అమ్మమ్మ సూర్యనమస్కారాలు మానుతుందా.... నాన్న పేపర్ రావడం ఆలస్యమైతే ఇల్లంతా గందరగోళం చేస్తారే... మరి వాళ్ళలాంటి వాడినికనూ... నేను. కాని ఈ పెద్దలకా విషయం అసలు తెలియనే తెలియదు నేనూ నాన్నగారంతఅయ్యాక ఇలా తిరగమంటే తిరగ్గలనా.... ప్చ....

వ్చు... ఏం తెలియదు.... అనుకుంటూండే వాడిని.

ఉదయమే ఎనిమిది గంటలకి లేచి బ్రష్ నోట్లో పెట్టుకొని డాబా ఎక్కాను. ఆ వేళప్పుడు మాస్ట్రీట్ సుందరులు పంపు దగ్గర పంతాలాడుతూ చూడముచ్చట కలిగించుతారు. నా చూపులు అప్రయత్నంగా పక్కింటి పెరట్లోపడి అక్కడ్నించి కదలనని మొరాయించాయి నా చూపుల నార్షించింది, తల ఆరబెట్టుకుంటున్న ఓ అందాల సుందరి... విశాలమైన నేత్రాలకు తీర్చిన కాటుక రేఖల్లాంటి ఆమె వినీల కుంతలాలు చిరుగాలికి నాట్యంచేస్తూ నా హృదయంలో గిలిగింతలు పెడుతున్నాయ్! పచ్చని గుండ్రని వదనం, వెడల్పాటి కనుదోయి, సూటిగా చూచే నాసిక, చిన్న ఎఱ్ఱ పెదాలు గల బిల్లినోరు, తళ తళలాడే చెక్కిళ్ళు, సన్నగా, పొడుగ్గా, నాజూగ్గా... ఉన్న ఆ అమ్మాయి నన్ను అక్కడే నిలబెట్టేసింది. తలెత్తి నన్ను చూచి లోపలికి కదిలిపోయింది. ఈ యింట్లో రెండు రోజుల క్రిందట పోష్టుమాష్టర్ గారు అద్దెకు దిగారని అమ్మ, అనుకుంటుంటే విన్నాను. ఈ అమ్మాయిని చూచాక వాళ్ళ విషయం తెలుసుకోవాలనే కుతూహలంతో చకచకా క్రిందికి వచ్చాను అమ్మమ్మని కొంచె కదిపితే చాలు విషయమంతా అడక్కుండానే చెబుతుంది అందుకే నెమ్మదిగా ఆవిడ దగ్గర జేరాను.

''అమ్మమ్మా! అపక్కింటి పోష్టు మాష్టరుగారికి ఎం పనే!'' అని నోరు జారాక గాని నా ప్రశ్నలో అవక తవక కనిపించలేదు.

''హారి వెర్రి నాగన్నా! నీలాటోడు ఎవడో రమణయ్యగారూ అని పిలిచి పేరేమిటని అడిగాడట.'' పక్కున నవ్వింది. తలగోక్కుంటూ ఇంట్లోకి జారుకున్నాను.

మర్నాడు కాలేజీ నుంచివచ్చి నారూంలో అడుగు పెట్టేసరికి చంద్రి, పక్కింటి అమ్మాయి నాపుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చంద్రి నన్నుచూసి "ఇతను మా ఆఖరన్నయ్య రాధాకృష్ణ. ఈ ఏడే ఇంటర్‌లో జాయినయ్యాడు వీడి గుణాలన్నీ నీకు ముందే చెప్పాగా" 'ఈఅమ్మాయి రాజేశ్వరి, ప్రస్తుతం అక్టోబరులో యుద్ధం చేసి ఎస్. ఎస్. ఎల్. సి. అనిపించుకోవాలనే ప్రయత్నంలో ఉంది మార్చి యుద్ధంలో గెలిస్తే నీ క్లాస్‌మేట్ అయ్యేది'

పరస్పరం నమస్కరించు కున్నాము.

"నాకు పుస్తకాలుచూస్తే ఎంత ఆనందమో చెప్పలేనండీ. అది చేతపట్టుకున్నానంటే అన్నం, నీళ్ళూ కూడా గుర్తురావు. మీ పుస్తకాల రేక్ చూస్తుంటే మాయింట్లో పెట్టుకోవాలనిపించుతుంది."

"ఓ అలాగే పెట్టుకోండి. ఎప్పుడైనా అడిగినప్పుడు మాత్రం ఇస్తే సంతోషం"

"ఒద్దులెండి. అంతమాటన్నారు చాలు" అని పువ్వులా నవ్వింది. రోజూ వచ్చి ఏవో పుస్తకాలు పట్టుకు పోతూఉండేది రాజేశ్వరి అంటే మాయింట్లో అందరికి చెప్పలేనంత ఇష్టం, ఆమెను అంతా రాజూ అని పిలిచేవాళ్ళు. నన్ను మిత్రులు కృష్ణా అన్నా యింట్లోమాత్రం రాధా అనేవాళ్ళు. రాజేశ్వరి, నేనుకూడా అలాగే చనువుగా పిలుచుకునేవాళ్ళం. పోష్టుమాష్టర్ జగన్నాధరావుగారి భార్యా శాంతమ్మగారు మాఅమ్మా "వదినా" అంటూ పిలుచుకునేవారు. ఆమె వండిన కూరలు, పిండివంటలు మాయింట్లో రుచి చూడకపోతే ఆవిడకి తృప్తిగా ఉండేదికాదు మాఅమ్మ కూడా అంతే!

"ఏమోయ్ రాధా!" అంటూ ఒక్కమారైనా నన్ను పలకరించకపోతే ఆవిడికి నాకూ కూడా తృప్తిగా ఉండేదికాదు. రాజేశ్వరి ఆ దంపతుల ఏకైక గారాల పుత్రిక.

"చూడు రాధా! మారాజాకి డిగ్రీ యిప్పించాలని వాళ్ళ నాన్నకి పెద్ద కోరిక. దీని వ్యవహారంచూస్తే ఈపరీక్ష గట్టెక్కేట్టు లేదు. కాస్త ఎప్పైనా తెలియనవి చెప్పు బాబూ" అన్నారావిడ ఒక రోజు.

ఈ మాటే రాజేశ్వరితో అంటే 'పరీక్షలింకా పదిహేను రోజులున్నాయేమో రాధా! ఈలోగా నీవు చెప్పేదేముంది, నాకొచ్చేదేముంది' అన్నది నవ్వుతూ! పుస్తకాలు తెస్కొన్నాను.

"ఎందుకూ ఇంగ్లీషు గ్రామరు చూస్తే గుండె గుభేలు మంటుంది. తెలుగు సూత్రాలు దేనికేది వాడాలో అసలే తెలియదు. ఆల్జీబ్రా తలుచుకుంటే గుండె గాభరాగా ఉంటుంది. ఇక సోషల్ పుస్తకంలో పానిపట్టుయుద్దానికీ కళ్ళికోటయుద్దానికీ తేడాయే తెలియదు. సైన్సు ......

''మరి ఏమీ తెలియకుండా ఎస్. ఎస్. ఎల్. సి. కి ఎలావచ్చావ్?

''చెప్పొద్దూ.... ఆవేళకి ముక్కుచివర పెట్టుకొని అక్కడ బరికెయ్యడం, ఏదో ఆ టీచర్ల పుణ్యమా అంటూ....''

''ఇంతకీ ఈపరీక్ష గట్టెక్కుతావనే నమ్మకం ఉందా ....?

''ఏవో కొన్ని కంఠతాపట్టాను. అవి వ్రాస్తే తప్పక విజయంమనదే''

''సరి సరి.... లాటరి పద్దతన్నమాట''

ఇద్దరం నవ్వుకున్నాము. రాజేశ్వరి అన్నట్లుగానే అదృష్టం బావుంది చదివినవే రావటంతో పరీక్ష గట్టెక్కింది. కాలేజిలో మాత్రం చదవటం నన్నుమించిన విషయం అంటూ ఇంట్లో వంటలూ, కుట్లూ, సంగీతం సాధకం చెయ్యటం మొదలు పెట్టింది. మా రెండు కుటుంబాలమధ్య స్నేహం దినదినాభి వృద్ధిఅవుతూ ఒకరు కనిపించకపోతే మరొకరికి ఏం తోచినట్లుండేదికాదు.

పరీక్షలయ్యాయి గదా అని పూర్వం కన్నా ఫ్రీగా తిరుగుతున్నాను. పిక్చరు

### బందరు కిళ్లీ సోడా అండ్ బీడీ వర్తక సంఘం 12 వ వార్షికోత్సవం.

పై వార్షికోత్సవము 3-12-61 నాడు శ్రీ రంగనాయకస్వామివారి ఆలయ ఆవరణలో, మ్యునిసిపల్ చైర్మన్ శ్రీ నన్నాల వేణుగోపాలరావుగారి అధ్యక్షతను జరుపబడినది అధ్యక్షులు సంఘ కార్యకలాపాలను విశదీకరిస్తూ అది సాధించిన అభివృద్ధిని సమీక్షించారు. స్థానిక ప్రముఖులు అనేకమంది ప్రసంగించిన అనంతరము నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగినది.

కెళ్ళాలని టాయిలెట్ అయి వెనక్కి తిరిగాను. గుమ్మంలో నిలబడి తదేక దీక్షతో చూస్తున్న రాజు కనిపించింది.

'ఏమిటి రాజూ! అలా చూస్తున్నావ్!' అన్నాను.

"నిన్ను చూస్తుంటే ఆడాళ్ళకన్నా మొగాళ్ళే అందమైనవాళ్ళేమో అనిపిస్తుంది రాధా! మొగాడివి గదా నీకా పంకులజుట్టు ఎందుకు నాకిచ్చేయిరాదూ!"

"మరి నీ పెద్ద జడ నాకిస్తావా.." అన్నాను నవ్వుతూ.

'ఏంజేసుకుంటావ్....?'

"మా ఆవిడికి సవరం కట్టించుతాను."

"ఉహూ." అంటూ ముక్కుపుటాలు ఎగరేసి వెళ్ళిపోయింది రాజేశ్వరి మెచ్చిన నా అందం మరొకసారి అద్దంలో చూచుకున్నాను. ఇంటర్ పాసయి బి.యస్ సి. లో జాయినయ్యాను. రాజేశ్వరి వాళ్ళ నాన్నగారు వాళ్ళ స్వంత ఊరు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు వాళ్ళు వెళ్ళేందుకు వారంరోజుల ముందు సంగతి.

"ఎనిమిదయింది ఇంకేంనిద్ర లేవరా" అంటూ అమ్మ, అమ్మమ్మ, చంద్ర, అందరూ వచ్చి నన్ను నిద్ర లేపేందుకు ప్రయత్నించి విఫలులై వెళ్ళిపోయారు. చంద్ర దుప్పటి లాగేసినా కూడా ముడుచుకొనే పండుకున్నాను. కొంచెంసేపు గడిచాక చెవ్వలో నీళ్ళు పడాయి. చంద్రిలా వుంది అని కళ్ళు తెరచి వెళ్ళే ఆమె జడ అందుకోవడంతో విసురుగా వచ్చి నావళ్లో పడిపోయింది. ఎవరు? రాజేశ్వరి. అక్కడితో నా నిద్ర మత్తు వదిలిపోయింది రాజు సిగ్గుతో పారిపోయింది. మరొక యువతి అయితే ఎదట బడేందుకు జంకేదేమోకాని రాజు మాత్రం ఓ గంట గడిచాకవచ్చి "ఏం రాధా! నిద్రమత్తు బాగా వదిలిపోయింది కదూ!" అంటూ కిలకిలా నవ్వింది. సిగ్గుపడేవంతు నా దయింది.

రాజేశ్వరివాళ్ళు వెళ్ళిపోతున్నా రంటే ఎంతో బాధగా ఉంది. రేపీపాటికి రాజు ఇక్కడ ఉండదులా వుంది. మనస్సంతా బాధగా ఉంది.

"ఏమిటి దీర్ఘంగా ఆలోచించుతున్నారు రాధాకృష్ణగారూ....

"కూర్చో రాజూ..."

"మేం రేపు వెళ్ళిపోతున్నాం రాధా" అన్నది కూర్చుంటూ

"అవును. ఆ సంగతే ఆలోచించుతున్నా"

"ఏ సంగతి" అన్నది కాటుక కళ్లు అల్లల్లాడించుతూ...

"నన్ను ఇక్కడ ఎలా ఉంచాలా అని"

"ఎందుకూ" అన్నది సూటిగా చూస్తూ.

"నిజం రాజూ! నీవు లేకపోతే నాకు పిచ్చెక్కుతుందేమో అనిపించుతుంది"

"ఉహూ..." అన్నది నవ్వుతూ.

"రాజూ నేనొక నిర్ణయానికి వచ్చాను. మనిద్దరం పెళ్ళి చేసుకుంటే మనల్ని ఎవ్వరూ విడదీయలేరు. మన వివాహానికి పెద్దలుకూడా ఎంతో సంతోషించుతారు."

రాజేశ్వరి విచిత్రంగా నవ్వింది.

"అదిమాత్రం అసంభవం రాధా!" షాక్ తిన్నట్లయింది నా పని

"ఏం నేనంటే నీకంత యిష్టంలేదా"

"చాలా యిష్టం రాధా.... అందులోనే అందం.. ఆ విషయాలన్నీ ఎందుకులే గాని...."

"నీ అభ్యంతరం ఏమిటో చెప్పు వీలైతే సరిదిద్దుకుంటా"

"నాకు కావలసింది అందమూ, కంఠ మాధుర్యము, చతురతవాగ్ధాటి ఇవే కాదు, రాధా! నా భర్త డాక్టరో, ప్లీడరో, లెక్చరరో అవ్వాలి. నేను హోదాగా గౌరవంగా జీవించాలి. అందమైన ఇల్లూ, నౌకర్లూ ఇలాంటివి ఎన్నో కోరికలున్నాయి నీవు బి. యస్. సి. కన్నా ఎక్కువ వెళ్ళలేవని నాకు తెలుసు ఇంటర్‌లో మంచి మార్కులొస్తే ఏ డాక్టరుకో పంపుదామనుకున్నా నంటూ మీ నాన్నగారు నిన్ను కేకలెయ్యలేదూ! నీ ఆర్డినరీ బి యస్. సి. కి ఎంత మంచి ఉద్యోగం వస్తుందో ఆలోచించు. మీ ఆస్తిని ఇద్దరు చెల్లెళ్ల పెళ్లిళ్లు చేసి, మీ నలుగురు అన్నదమ్ములు పంచుకుంటే నీ వాటా ఎంత వస్తుంది! మీ పెద్దన్న లాయరు, చిన్నన్న యింజనీరు, మూడో ఆయన హౌస్ సర్జను చేస్తూ వేరే వ్యాపారాలుండి ఎంత హాయిగా గడిపేస్తున్నారు. ఆఖరివాడివై అవకాశాలుండి కూడా సద్వినియోగం చేసుకోలేని నువ్వు ఏ విధంగా పైకి వస్తావు! మీ వదిన లందరి ముందూ నీ భార్య స్థితి ఎంత హీనంగా ఉంటుందో ఆలోచించు. మీ అక్కయ్యలకి మంచి సంబంధాలే చేశారు. మీ చెల్లెళ్ళకి కూడా అదే ప్రయత్నంలో ఉన్నారు. వాళ్ళనిచూచి నిట్టూర్చుచూకూర్చోవాలి కదూ నీ భార్య. వాళ్ళ ముందు నీ తక్కువ తనం ఆలోచించు. అందుకే నిన్ను కాదనాల్సి వచ్చిందిరాధా!" అన్నది రాజేశ్వరి ధృఢస్వరంతో, నేనేమీ మాట్లాడలేదు. వాళ్ళు వెళ్ళిపోయారు. కాని రాజు మాటలు మాత్రం నాలో ప్రతిధ్వనించుతూనే ఉన్నాయి.

నే నీనాడు ఈ విధంగా ఆలోచించనే లేదు. రాజు మాటలలో కాదనేది ఒక్కటి కూడా లేదు అవును. అన్నయ్యల ముందు నా స్థితి ఎంత నీచంగా ఉంటుంది. అయినా పైకి వచ్చేందుకు యింకా అవకాశం ఉంది. ఇతర వ్యాపకాలు వదిలిపెట్టి నా మనస్సును చదువుపైననే కేంద్రీకరించాను. బి. యస్. సి. లో మంచి మార్కులు రావటం మొదలుపెట్టాయి. లెక్చరర్లకి అతి సన్నిహితుడనయ్యాను. నేను కష్టపడినందుకు క్లాసు రావటం ఎమ్. ఎస్. సి లో సీటు రావటంతో ఫలితం దక్కింది. నా పట్టుదలకి అమ్మమ్మ కూడా ముక్కుమీద వేలుంచుకుంది. వదినలు వాళ్ళతరుపు పిల్లల్ని నా కోసం వెతుకుతున్నారు. కాని నేను ఎవర్నీ లెక్కచేయలేదు. చదువు పూర్తవటం ఇక్కడ లెక్చరర్‌గా జాయినవటం జరిగిపోయింది ఇన్నాళ్ళకు మళ్ళీ రాజేశ్వరి కనిపించటంతో గతం కళ్లముందు తిరిగింది నా ఆశాసౌధాలన్నీ నేల కలిపినా ఆమె వలననే ఉన్నతుడనయ్యాను. కాని ఆమె నాకు దక్కకుండానే పోయింది.

[సశేషం]